గ్రహస్థితి: మిథునంలో కేతువు; కర్కాటకంలో గురువు; తులలో ఉక్ర శనుడు, వృశ్చికంలో సూర్యుడు; బుధుడు 30 వ తేదీ ఉదయం వరకు తులలో, తర్వాత వృశ్చికంలో; ధనుస్సులో రాహువు; కుంభంలో బుధుడు, చంద్రుడు ధనుర్మకర, కుంభ, మీనాలలో.

* * * *

బంగారు ధర 2, 3. తేదీలలో కొద్దిగా పెరుగి, తగ్గుతుంది.

* * * *

వేరుశనగ పప్పు, నూనె ధరలు 3, 4 తేదీలలో కొద్దిగా తగ్గుతవి.

తారాబలం-చంద్రబలం

1954 నవంబర్ 28 వ తేదీ ఆదివారంనుంచి డిసెంబర్ 4 వ తేది శనివారంవరకు

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

వారం మొదటి సగభాగంలో వ్యవహార సంధర్భాలలో కొంత ప్రతికూలంగా కనబడుతుంది; కాని రెండవ భాగంలో ఈ ప్రతికూలత సద్దుబాటులవుతుంది. వృత్తి, వ్యాపారాలలో ఈ వారం అకస్మాత్తుగా కొన్ని అనుకూలమైనమార్పులు వస్తవి. ఈ మార్పులవల్ల ధనలాభం, గౌరవ వృద్ధి వస్తవి; యీ మార్పుల ఫలితం చాలా కాలం వరకు వుంటుంది. పిల్లల శుభకార్యాలు నెరవేర్చగలుగుతారు. చాలాకాలంనుంచి ప్రయత్నిస్తున్న స్థిరాస్తివిషయం అనుకూల మవుతుంది. మీరు అన్నివిధాల సహాయపడగల మనుష్యులు స్నేహమవుతారు. ఎబ్బెట్టదిక్కు-ప్రయాణం అనుకూలంకాదు. 28, 29, 30 తేదీలలో శుభకార్యాలు; ప్రయాణాలు, పెద్దఖర్చులు.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా] రోహిణి, మృగశిర 1, 2 పా.

కుటుంబ సంబంధమైన ఆశాంతి చాలా వరకు తగ్గుతుంది. ఈ విషయం వారం ఆరంభంనుంచే తెలుస్తుంది. డబ్బు చిక్కు ఈ వారం ఎక్కువగా వుంటుంది. ఈ సందర్భంలోనే ఆప్తులలో కొందరితో ఏవాదాలకు దిగవలసి వస్తుంది. వారం మధ్యకాలంలో దూరపు ప్రయాణాలు చేస్తారు. పుణ్యక్షేత్ర దర్శనం జరుగుతుంది. స్థిరాస్తి వృద్ధి, గృహ నిర్మాణంవంటి పనులు కొంత ఆలస్యం మీద నెరవేరేటట్లు కనబడుతవి. అత్యులతో తగాదాలు, విషప్రాణులవల్ల బాధలు, అనారోగ్యం— ఈ చిక్కులు ఈ వారం కొంత యెక్కువగా వుంటవి. కోర్టు వ్యవహారాలలో జయప్రదంగా వుంటవి. బుద్ధి బలంవల్ల పెద్ద చిక్కు నొకదానిని తప్పుకొంటారు. 3, 4 తేదీలలో పుణ్య ప్రయాణాలు; నౌకలువల్ల భయం, ధనహాని త్రిప్పుట.

మిథునం ; [మృగశిర, 3, పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

మీరు ఈ వారం, మీ ఆరోగ్యం విషయమై ఎక్కువ హుషారుగా వుంటారు. ఉన్నట్లుండి నరాల బలహీనత, దేహసంధి స్థానాలలో బాధలు కలుగుతవి. పొరమంతా ఆదిత్య హృదయ పారాయణ, సూర్య నమస్కారాలు చేసుకొంటే మీ ఆరోగ్యం బాగుంటుంది. వృత్తిలో రానున్నట్లు కనబడిన అభివృద్ధికి శత్రువులవల్ల కొన్ని ఆటంకాలు ఏర్పడుతవి. అయితే కొద్దికాలంలోనే ఆ చిక్కులు తీరిపోతవి. ఒక సమర్థుడైన స్నేహితుని సహాయంవల్ల కోర్టు వ్యవహారాలలో విజయం సాధించి గలుగుతారు. ఈ వారం చాలావరకు మనశ్శాంతినిచ్చే మంచి ప్రయత్నాలతో కాలం గడుస్తుంది. పిల్లల శుభకార్యాలు నెరవేర్చగలుగుతారు. దానార్జనకు ఉపకరించే సంస్థలు నిర్మించగలుగుతారు. 29, 30, 1 తేదీలలో అనారోగ్యం; త్రిప్పుట; డబ్బు యిబ్బందులు.

కర్కాటకం : (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష.)

పిల్లల శుభకార్యాల సందర్భంలో ఈ వారం అంతగా అనుకూలంగా కనబడదు. ప్రతి ఆదుగునా ఏదో ఒక ఆటంకం ఏర్పడుతూ వుంటుంది. ఆత్మీయుల అనారోగ్యం మొదలైన ఉపద్రవాలవల్ల ఈ వారం చాలా చికాకుగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో చురుకుగా ముందడుగు వేయడానికి అవకాశం కనబడదు. ఇతరులతో చేరి చేసే దానార్జన ప్రయత్నాలలో ఈ వారం నష్టాలు రాగల అవకాశాలు బాగా వున్నవి. లాటరీ, రేసులలో జయప్రదంగా వుండదు. కోర్టు వ్యవహారాలలో అనుకూలంగా వుంటుంది. 2, 3, 4 తేదలలో అకస్మాత్తుగా దేహపీడ ; పిల్లల అనారోగ్యం, నిందలు.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

ఈ వారంకూడా అంతగా అనుకూలంగా వుండదు. మీరు, గొప్పలాభాన్ని, విజయాన్ని కోరి చేస్తున్న పెద్ద ప్రయత్నాలు అందరావు; ఇంకా మరి కొంత దూరంగా పోతవి; కాని, నిరాశకు అవకాశం కనబడదు. ఉపకార అభిప్రాయంతో యితరుల కష్టసుఖాలలో జోక్యం కలిగించుకొనడం వల్ల నిందలు, అశాంతి సంభవిస్తవి. ఖర్చుపెట్టి నడబ్బుకు మంచిఫలితం కనబడకపోగా, ఎవరేవరికి ఋణాలు ఏర్పడుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో తగినంత ప్రోత్సాహకరంగా వుండదు. పిల్లలనిమిత్తం ఈ వారం ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్టడం, ప్రయాణాలు చేయడం జరుగుతుంది. ఇతరులవద్దనుంచి ఎదురుచూచినడబ్బు చేతికిరాక, ఇబ్బందులలో పడడం జరుగుతుంది. 3, 4 తేదీలలో అనారోగ్యం; త్రిప్పుట; డబ్బు యిబ్బందులు.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం డబ్బు విషయంలో అనుకూలంగానే వుంటుంది. విశేషం శ్రమపడనవసరం లేకుండా అదృష్టబలంవల్ల, పెద్ద మొత్తాలుగా డబ్బు, స్థిరాస్తి, వస్తువాహనాలు మొదలైనవి చేతికి వస్తవి. కుటుంబంలో శుభసంతోష కార్యాలు నెరవేరుతవి. ఈ సందర్భంలో చిన్న కలతలు రేగినా, వెంటనే సర్దుకుపోతవి. మీ వృత్తి ఉద్యోగాలలో వచ్చే చిక్కులను ఒక ఆప్తుడు, మీకన్న ఉన్నతస్థితిలోనివారు తొలగించి యిబ్బంది రాకుండా చేస్తాడు. కోర్టు వ్యవహారాలు అనుకూలమవుతవి. ప్యాక్టరీలవంటి సంస్థలను ఆరంభించగలుగుతారు. ఆడంబరపు ఖర్చులెక్కువ. 28, 29 తేదీలలో డబ్బురాలడి; బంధువుల రాకపోకలు; అపాయం.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]

ఈ వారం శుభకాలంగా కనబడుతుంది. కొన్ని నెలలనుంచి లేని మనశ్శాంతి యిప్పుడు మరల ఏనబడుతుంది. ఈమధ్య నచ్చిన కతరకాల యిబ్బందులు గత వారం నుండే తగ్గుతూ రావడంవల్ల, ఈ వారం చాలా ప్రశాంతంగా వుంటుంది. వృత్తిలో నిలకడ, మనుగుబాటు కనబడుతవి. కుటుంబంలో శుభ, పుణ్య కార్యాలు నెరవేరుతవి. స్థిరాస్తిని అభివృద్ధి చేయగలుగుతారు. వ్యాపారం వంటి వృత్తిలో యింతకుముందు వచ్చిన చిక్కులు, నష్టాలు తీరిపోతాయి. స్వస్థత ఏర్పడుతుంది. ఉద్యోగంలో పెరుగుదల పట్టుతుంది. వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. మాటగాంభీర్యంతో పెద్ద లాభం సంపాదించగలరు. 1, 2, 3 తేదీలలో బుద్ధిబలంవల్ల విజయం, పరోపకారం. కుటుంబంలో శుభకార్యాలు.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

పైకి తెలియని కలవరాలు ఎక్కువగా అవుతవి. డబ్బురాకడ తెలుస్తుంది కాని, ఎట్లా పోయిందో తెలియదు. కుటుంబంలో ఎవరూ సుఖంగా వున్నట్లు గానీ, తృప్తిగా వున్నట్లుగాని కనబడదు చిన్న యిబ్బందులే. మీమనస్సు స్థిమితంలేకుండా చేస్తవి. వృత్తి, వుద్యోగాలలో ఏ విధమైన చిక్కులు కనబడవు; ధనదాయం కూడా పెరుగుతుంది. అధికారుల సహాయం లభించి వ్యవహారాలు అనుకూలమవుతవి, సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. ఆప్తుల శుభకార్యాల సందర్భంలో దూర ప్రయాణాలు చేస్తారు. 28, 29, 30 తేదీలలో విందులు; విలాస ఏర్పాటులు; చిన్న కలహాలు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారంకూడా అంత మంచికాలం కాదు. మనస్సుకు స్థిమితం తక్కువ. మీరుచేసే ఆలోచనలన్నీ మనస్సులో ఆణగిపోవలసిందేగాని, ఒక కార్యరూపం పొందదు. డబ్బుఖర్చు ఎక్కువ; త్రిప్పుట ఎక్కువ. దేహ సౌఖ్యం తక్కువ. ఆరోగ్యంకూడా సరిగా వుండదు. అయితే ఆ చిక్కులు గత నాలుగైదు వారాలలో కన్నా ఈ వారం తగ్గుతవి. వృత్తి వ్యాపారాలలో కూడా బాగా స్థిమితం కనబడదు. డబ్బు రాబడి తృప్తికరంగా వుండదు. ఇన్నియిబ్బందులలోను పిల్లల శుభ సంతోష కార్యాలు, కొన్ని పుణ్యకార్యాలు నెరవేరుస్తారు. 30, 1, 2 తేదీలలో పిల్లల గురించి పెద్ద ఖర్చులు ; బంధుమిత్రుల రాకపోకలు ; మనస్సుకు అశాంతి.

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గత వారంకన్నా ఈ వారం కొంత మేలు. మీ యిబ్బందులలో సహాయం చేయడానికి ఒక ఆప్తుడు ముందుకు వస్తాడు. దేహారోగ్యం విషయమై జాగ్రత్తగా వుండండి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఇండ్లు, భూములు మొదలయిన స్థిరాస్తిని వృద్ధిచేసే ప్రయత్నాలు చాలా అనుకూలంగా కనబడుతవి. వ్యాపార, వుద్యోగాలలో బాగా తృప్తికరమైన మార్పులు వస్తవి. ధనదాయం పెరుగుతుంది. ఈ వారంలో అతి ముఖ్యమైన దూర ప్రయాణాలు జరుగుతవి. పిల్లల సంతోష కార్యాలు నెరవేర్చగలుగుతారు. 2, 3 తేదీలలో ఎత్తు, వాహనలాభం, వ్యవహారజయం.

కుంభం : [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూ. భా. 1, 2, 3 పా.]

గడచినవారం కన్నా ఈ వారం కొంత యోగదాయకంగా కనబడుతుంది. ముఖ్యంగా వృత్తి, వ్యాపారాలలో, గౌరవంలో వృద్ధికర మైన మార్పులు కనబడుతవి. ఈ వారం కుటుంబంలో అకస్మాత్తుగా కొన్ని పెద్ద ఖర్చులు వచ్చిపడుతవి. స్థిరాస్తి అభివృద్ధికోసం డబ్బు ఖర్చుచేస్తారు. దైవ, శుభకార్యాలు నెరవేరుతవి. ఈవారం అకస్మాత్తుగా పెద్దమొత్తం డబ్బు చేతికి వచ్చే సూచన లున్నవి. అయితే అందువల్ల మీరు పొందే ప్రయోజనం చాల తక్కువ. మీరు పిల్లల ఆరోగ్యం విషయమై శ్రద్ధచూపడం అవసరం. వారాంతంలో మనశ్శాంతికరమైన ప్రయాణం ఒకటి చేస్తారు. 29, 30 తేదీలలో డబ్బుచిక్కులు ; దూర ప్రదేశాలనుంచి అనుకూల, లాభవార్తలు.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

అనేకరకాల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ మీరు పైన పెట్టుకొన్న పెద్ద ప్రయత్నాలను ముందుకు సాగించుతారు. ఆప్తుల విషయంలో యింతకు ముందు రెండుమూడు వారాలలో ఏర్పడినచింత చికాకు యిప్పుడు తగ్గిపోతవి. ఖర్చుతగ్గి మీరు నిర్వహించవలసి వున్న పెద్ద ఖర్చులకు కావలసిన డబ్బు ఏదో ఒక విధంగా చేతికి అందుతుంది. వృత్తిలో కొంత స్థిమితం యేర్పడుతుంది. ఈ స్థితి తప్పు జరుగకుండా కొందరు యత్నిస్తారుగాని, దైవం మీకు అనుకూలంగా వుండడం వల్ల అపకారం జరగదు. 1, 2, 3 తేదీలలో పిల్లల అనారోగ్యం; పెద్ద ఖర్చులు; ప్రయాణాలకు ఆటంకాలు.

శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147, మింట్‌స్ట్రీట్, మద్రాసు-1

రూపవాణి

ఫిలిం విజయానికి సినేరియో ముఖ్యం-శ్రీ మణి భట్టాచార్జీ అభిభాషణ

"ఇటీవల ఒక భారతీయ చలనచిత్రాన్ని ఒక విదేశ విమర్శకుడు సమీక్షిస్తూ ఇండియాలో చలనచిత్ర నిర్మాణానికి ఒక్క సినేరియో రచయితలు మినహా అందరు వున్నారు అని అన్నాడు. మనకు మంచి కథలున్నాయి. సమర్థులైన నటీనటు లున్నారు. ప్రకృతి రమణీయకతకు సుందర స్థలాలున్నాయి. ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు వున్నారు. లేనిదల్లా సినేరియో రచయితలేన"ని ప్రసిద్ధ వంగ సినేరియో రచయిత శ్రీ మణి భట్టాచార్జి అన్నారు.

'ఆంధ్రప్రభ' విలేకరితో ప్రత్యేకంగా జరిపిన ఇంటర్వ్యూలో శ్రీ భట్టాచార్జీ యింకా యిలా అన్నారు:

"ప్రతి కథను చలనచిత్రంగా జయప్రదంగా ఎలా రూపొందించలేమో, అలాగే ప్రతి రచయిత జయప్రదమైన సినేరియో రచయిత కాలేడు. సినేరియో రచన ఒక కళ. ప్రత్యేక శ్రద్ధాసక్తులతో నేర్చుకొని పెంపొందించు కోవలసినట్టిది. నిర్మాతలు ఈ విషయంలో అంత శ్రద్ధ వహించినట్లు కనిపించదు.

"అన్ని చిత్రాలు విజయం పొందుతున్నవే; సినేరియో బాగుండకనే విజయం పొందగలవా?" అని ప్రశ్నించవచ్చు. విఫలమై పోతున్న చిత్రాల సంఖ్యలో వాటిని చూస్తే, విజయంపొందుతున్నచిత్రాల సంఖ్య తక్కువ. అ కొన్ని చిత్రాల విజయం సినేరియో రచన మినహా యితర అంశాలవల్లనే చేకూరిందని చెప్పవచ్చు.

"సినిమా శ్రవ్యప్రధానమైనదికాదు. దృశ్యప్రధాన మైనది. ఒక అమ్మాయి అమ్మాయి అని, దీపం దీపమనీ తెలియుకోడానికి సినిమాకు వెళ్ళి వినేనేమిటోవాలా? పుస్తకాలు చెప్పుకుముందుగా దానిని మనం ఒక పరిమితకాలంలో ప్రేక్షకులకు చదువుతున్నామన్నమాట ఈ కథ చెప్పేపద్ధతే చిత్రానికి ప్రాతిపదిక. ప్రేక్షకులు అగమ్యస్థితిలో పడకుండా చిత్రంలోని కథను సులభంగా గ్రహించగలగడానికి వీలుగా దొంతరతరుగుతూ లేకుండా నాటిగా స్పష్టంగా చెప్పడానికి ప్రయత్నించాలి.

"కొన్ని చిత్రాలు చూసిన తర్వాత, దాని లోని కథ, ఆ కథ ఉద్యమం ఏమిటో తెలియక ప్రేక్షకులు విసిగిపోతూ వుంటారు.

"ఫిలిమునకు కథ ప్రాణప్రదమైనదే అయితేనేమి పాత్రల పోషణ విషయంలో శ్రద్ధ వహించాలి. కథలోని సంఘటనల పరిణామం, కాలగతి, వారి వేషాలలో తదనుగుణంగా మార్పు కలిగించాలి. కథలలో అసంబద్ధ సంఘటనలను తారీదుచాటు మచ్చుకు ఒక సంగతి. స్టుడియోలలో నాయకుడు గుర్రాల మీద, మోటారుసైకిళ్ల మీద విపరీతవేగంతో శత్రువును తరుముకుపోవడం హాస్యాస్పదంగా అగిపోయి తన ప్రియురాలిని చంద్రునితోను, కలువలతోను పోలుస్తూపాట పాడడం వంటి సంఘటనలు రసానౌచిత్యానికి భంగం కలిగిస్తాయి. వీరులు, యోధులు ప్రేమిస్తారు. వారి శౌర్య, ధైర్య, సాహసిక పర్యల వల్లనే ప్రేమభాజను లౌతారు కాని ప్రణయగీతాల వల్ల కాదు.

"కొన్ని సంఘటనల కలయికే కథగా రూపొందుతుంది. ఈ సంఘటనలను ఒకదాని వెంబడి మరొకటిగా చూపుతున్నపుడు అవి ఆ కథను ముందుకు గొనిపోగలిగేటట్లుగా ప్రదర్శించాలి.

"ప్రేక్షకులలో వేర్వేరు తరహాల రుచులు కలవారుంటారు. వారి ప్రవృత్తులు భిన్నమైనవి. ఒక రాష్ట్రం ప్రజల ఆచార సంప్రదాయాలు, మరొక రాష్ట్రం ప్రజల ఆచార సంప్రదాయాలకు, అభిరుచులకు భిన్నంగా వుంటాయి. ఈ సంగతి నిర్మాతలకు తెలుసు. కనకనే కథలో ప్రేమ, హత్య, నృత్యం, సంగీతం, హాస్యం అన్ని గుదిగుచ్చి చూపడానికి యత్నిస్తూ వుంటారు. అన్ని చేర్చడంలో కథ అధ్వాన్నంగా తయారై అసంతృప్తి కలిగిస్తుంది.

"పాటలు సమయోచితంగా ప్రవేశ పెడితే బాగుంటుంది. మన చిత్రాలలో ఒక లోటే. చిత్రం విజయానికి పాటలు కొంతవరకు తోడ్పడుతయంటే అంగీకరిస్తాను కాని, సందర్భ శుద్ధిలేని పాటలు కథను 'ఖూనీ' చెయ్యడమేగాక, సంగీతం అంటే కూడా ఏవగింపు కలిగిస్తాయి.

"విదేశాలలో కూడా మన చిత్రాలు ప్రదర్శనను త్రివంగా ప్రయత్నిస్తున్న సందర్భంలో యింతవరకు అశ్రద్ధ చెయ్యబడుతున్న సినేరియో రచనకు ప్రాధాన్య మివ్వడం అవసరం. సినేరియో రోజుభూయిష్టంగా కథను చిత్రీకరించి ప్రదర్శింపుతున్నారు తైరెత్తయగాని, నటీనటులుగాని విజయం సాధించబడానికి అసంభవమే కాగలదు."

చిత్రజగతి

రాగిణీదేవి "అర్ధాంగి" చిత్రం విశ్రాంతి పూర్తికావచ్చింది. ఈ చిత్రాన్ని శ్రీ పి. పుల్లయ్యగారు డైరెక్షన్ చేస్తున్నారు.

విజయవారి 'శరణు' పరిణయం' చిత్రంలో శ్రీ ఎస్. టి. రామారావు, శ్రీమతి సావిత్రి ప్రధాన పాత్రలు నిర్వహిస్తారని, శ్రీ సింగిశెట్టి నాగేంద్రరావుగారు సంభాషణలు వ్రాస్తారని తెలుస్తున్నది.

శ్రీ రాజరాజేశ్వరీవారి "సమ్మోహనాయి" చిత్రం పూర్తి అయింది. త్వరలోనే విడుదల చేస్తారనుకొంటున్నారు.

శ్రీ సి. యస్. పి. పిళ్ళయ్యవారి "అదితి" చిత్రం షూటింగు వాహినిలో జరుగుతూన్నది. ఇప్పటికే నూరు వంతుల చిత్రం పూర్తయినట్లు తెలుస్తున్నది. దీనికి శ్రీ ఎల్లాప్రగడ రావుగారు దర్శకులు. ఇందులో శ్రీమతి కాంచన, పుష్పలత, డి. హేమలత, అమ్మాజీ, కాళ్ళకు, రేలంగి, ఆదినారాయణ మొదలగువారు నటిస్తున్నారు.

రాజేచిన్నకథ

"ఫీస్నిగారూ!" అన్నకేకవిని సావిత్రమ్మ తలుక్కుమనడి, పిలిచేవాడు ఎవరై వుంటారా, అని కాస్సేపాలోచించింది. ఆ కంఠ ధ్వని, ఆ పిలుపుతీరూ ఏంటే హాత్తుగా ఎవరో జ్ఞాపకానికొచ్చాయి. "రాజీకాదు కదా" అని మనస్సులో అనుమానపడి, గబగబా పంటి పిల్లని చంకనేసుకొని, ఎదురుగుండా వెళ్ళి, తలుపు తెరిచింది సావిత్రమ్మ. గుమ్మం ఆవతల 20 సంవత్సరాలయవలె సన్నగా గిరగిరంగా ముస్తాబుచేసుకున్న, చిరునవ్వుతో "నన్ను మరచిపోయారా ఫీస్నిగారూ" అంటూ అతిచనువుగా డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుంది. సావిత్రమ్మకు మతిపోయినట్లయింది. "ఆ. రాజీ, ఇంకా సందేహమెందుకూ?" అని మనస్సులో అనుకుని పైకి మాత్రం పూర్వపు గౌరవానికి లోటు రాకుండా "ఎప్పుడొచ్చావే, రాజీ!" అంటూ లేని ఆప్యాయతను ప్రకటించబోయింది సావిత్రమ్మ. "బుజ్జి, రాధ, కమలా, అంతా కుశలేనా రావూరా" అంటూ రాజీ ఏనివాళ్లే చేటలలోకి తీసుకుంది. "ఆ అంతాబాగానే వున్నాం" అంటూ సమాధానం చెప్పింది కాని సావిత్రమ్మ మనస్సు మనస్సులో లేదు. "ఎంత నాజూకొచ్చిందీ ముండకీ" అని మనస్సులో విస్తుపోసాగింది. "బాబాయిగారు ఆఫీసు కెళ్ళారా" అంది రాజీ ఏనివాణ్ణి బిళ్ళలు తినిపిస్తూ. సావిత్రమ్మకు అకారణంగా అసూయ మనస్సులో బాధిస్తోంది— 6 సంవత్సరాలక్రితం సంగతి సావిత్రమ్మ బుజ్జిని కడుపుతో వుండి, పురిటికి బలవంతాన పుట్టింటి కెళ్ళింది. అప్పటికి రాధాపరావుగార్కి గుమాస్తా పుట్టోగనే. సావిత్రమ్మకు పుట్టింట్లో ఏమీ రోచేదే కాదు. అయినా "తప్పదు కదా" అని బలవంతాన రోజులు గడుపుతూ ఆ పల్లెటూర్లో వుండాల్సిందే. రోజూ రాజీ చెరువునుంచి నీళ్లు పట్టికెళ్ళటం సావిత్రమ్మ కంట పడేది. రాజీ అంతపెద్ద అందకత్తె కాకపోయినా, ఆ మెరిసే కళ్ళలో దైన్యము, జుట్టాన ఎదటి హృదయాన్ని దాంతో నింపుతాయి. "తల్లి తండ్రిలేని ఈ అనాథ జీవితాన్ని ఎట్లగడపటం" అనే భావాన్ని అనుక్షణం కనబరుస్తూ వుండేది యా కళ్ళు. రాజీకి ముసలి మేనత్త తప్ప ఎవ్వరూ లేరు. ఇంటెడు పనిచేసుకుని, పొరుగువాళ్ళకు కూడా సహాయపడే తత్వం రాజీది. ఇరుగు పొరుగువారికి తల్లో నాలుకలాగా తన జీవితాన్ని గడుపుతోంది రాజీ. సావిత్రమ్మ కళ్ళు రాజీమీద పడ్డాయి. "చిన్నపిల్ల చురుగ్గా పనిచేస్తుంది. తన కెల్లాగో ఒక మనిషి సహాయం కావాలి. పైగా వీరది కాబట్టి చవకగా వస్తుంది. ఇవన్నీ ఆలోచించే సావిత్రమ్మ రాజీని తనతో తీసికెళ్లే విషయంలో ముసలి మేనత్తతో ప్రస్తావించింది. ముసలిది మొదట కొంచెం బెట్టు చేసినా, డబ్బు తన పేర బ్యాంకులో కట్టుతామనే హామీ ఇచ్చింది సావిత్రమ్మ. ముసలమ్మ డబ్బుకు లొంగక తప్పింది కాదు. సావిత్రమ్మ కోరిక ప్రకారం రాజీని పట్టణం పంపించింది ముసలమ్మ. రాజీ భావాలను మాటల ద్వారా వ్యక్తపరచలేకపోయినా, ఆ అమాయకమైన కళ్లు మాత్రం, ముసలి మేనత్తను విడవబూనికి ఇష్టపడనట్లు వ్యక్తం చేశాయి.

సావిత్రమ్మ దగ్గర కొచ్చిన తర్వాత రాజీ కొద్దిరోజులు కొత్తగా వున్నా, తొందరలోనే ఇరుగు పొరుగువారి ప్రశంసలకు పాత్రురాలైంది. సావిత్రమ్మ ఒక్క పని చెయ్యక్కర్లేకుండా, సమస్తం రాజీచేసుకుపోతూవుండేది. "మాక్కూడా ఇట్లాంటి పిల్లను చూసిపెడుదురూ" అన్న ఇరుగుపొరుగువారి మెప్పులను వింటూ సావిత్రమ్మ పొంగిపోతూ వుండేది. రోజులు ఒక్కటిలాగా గడుస్తాయా? ప్రక్కఇంటి మనసబుగారమ్మాయి శారదతో రాజీకి పరిచయమేర్పడింది. తనతో మాటమాత్రమన్నా పలుకరించని శారదాంబ, రాజీతో చనువుగా మాట్లాడటం సావిత్రమ్మకు చెప్పరాని తంపంపుగా తోచేది. తను ఎన్నినాళ్లు మంచం పట్టినా, ఏదో ఒక వంకని రోజు కొక సారైనా, రాజీ వాళ్ళింటి కెళ్ళకుండా వుండేదే కాదు. సావిత్రమ్మచేత మాటపడబడుండా, తిరిగి పనులచేసేకి సక్రమంగా అన్నిపన్లు విడువు లేకుండా చెయ్యడంవల్ల, రాజీని బాహ్యంగా పొందించలేకపోయేది సావిత్రమ్మ.

ఒకరోజున సావిత్రమ్మ మనసుండ బట్టలేక "ఏం చేస్తావే రాజీ? వాళ్ళింటి కెళ్ళి" అంది హేళనగా. "శారదాంబగారు చదువు నేర్పుతున్నారండీ. అందుకని మేడ మీదున్నాను" అన్నది రాజీ పక్షిలాగ్రిపుతూ. సావిత్రమ్మకు నిప్పులో, నిప్పులో తెలియలేదు సరిగదా చురకు పుట్టుకొచ్చింది. "నీకు నాను చదువేమిటే, ముష్టిముండా!, అంటూ తన అక్కసును తీర్చుకుంటేకాని, మనస్సు తేలికపడలేదు. "రేపటినుంచి మధ్యాహ్నం పూట పిల్లకు పలహారం కావాలంటున్నారు. చేసిపెట్టాలి" అంటూ నీకు చదువు నాగిన్నాడా? అన్న భావాన్ని రాజీ హృదయంలో నాటిందో లేదో నన్న తీక్షణంగా కళ్ళలోకి చూసింది సావిత్రమ్మ. "అట్లాగే మేనత్తను ప్రాణంమీద కొచ్చింపకని తలుపొచ్చింది. సావిత్రమ్మకు రాజీమీద అసూయ మాడుస్తూనేవుంది.

అందుచేత రాజీని సంపడం సావిత్రమ్మకు కష్టసుఖమనిపించలేదు. రాజీకి మాత్రం విడిచి వెళ్ళాలని లేదు. శారదాంబగారికి ఏ విధంగా తను కృతజ్ఞత చూపెట్టగలదు. స్నేహితురాలిద్వారా అతిప్రేమమీద శలవు తీసుకున్నారు. రావూపరావుగారు మాత్రం "మా ఆఫీసులో ఖర్చు బాగా వారేగా వుంది రాజీ" అని హెచ్చరించారు.

సూర్యా ఇప్పుడు రాజీ సావిత్రమ్మగారికి కనుపించి "క్షేమకు మొచ్చినా పిన్నిగారూ" అంటూ చిరునవ్వుతో నలబడింది వెళ్ళటానికి. "నువ్వా! రాజీ!" అంటూ నిశ్చేష్టురాలై నిలబడిపోయింది సావిత్రమ్మ.

ఓసే రాజీ, అంటూ సావిత్రమ్మ పెద్దకేకవేసింది ఆ కేకకు నిద్రలో వున్న రాఘవరావుగారు మేల్కొని "ఏమిటా కేకలు" అంటూ విసుక్కున్నారు. సంగతి తెలుసుకుని "రాత్రి పడుకుని మనకేం పనిచెయ్యాలి? పోనిద్దూ! చిన్నపిల్ల ఉదలాటపడుతోంది" అని సర్దేశారు. "దాన్లేండి మీ కబుర్లు. ఇంటికి పెద్ద, పొరుగుకి శ్రీ మహాలక్ష్మి" అంటూ కోపంతో మెదలకుండా పూరుకుంది.

ఈ విధంగా మూడు సంవత్సరాలు కాలగర్భంలో మిళితమైనాయి. రాజీ వచ్చే సంవత్సరం మెట్రిక్ పరీక్షకు వెళ్ళాలని నిశ్చయించుకున్నది. రాజీ చదువు అభివృద్ధిలో పాటు, సావిత్రమ్మ ఈర్ష్యకూడా పెరుగుతూ వచ్చింది. ఒకనాడు రాజీ ఉదయాన్నే కాఫీ కాస్తోంది రాని ఇంగ్లీషు పద్యాన్ని వల్లిస్తూ, సావిత్రమ్మ పిల్లలతో సహా నిద్రలేచి వచ్చి, సాపకాళంగా కుంపటి దగ్గరచేరి "అయితే రాజీ! నీచదు వెందాక వచ్చిందే" అంది పెటకారంగా. "వచ్చే ఏడాదిలో పరీక్షకు కట్టవచ్చునని శారదాంబగా రంటున్నారు." అంది రాజీ కాఫీ కలుపుతూ. "అయితే నువ్వుకూడా మీ బాబాయిగారి మర్లె ఆఫీస రవుతా వన్నమాట" అంటూ కాఫీ త్రాగుటం పూర్తిచేసి ఫక్తుకు కాఫీపట్టికెళ్ళింది సావిత్రమ్మ. రాజీ ఆలోచనలోపడింది. తను ఇంకముందు జీవితమెట్లాగడవాలా,అనిసావిత్రమ్మగారిపెటకారం రాజీ మనస్సుని పొడుచేసింది. "పోనీ! ఇట్లాగే వంటలు చేసుకుని బ్రతక్కూడదూ?" రాజీకి దుఃఖము పొర్లివచ్చింది. చిన్నప్పటినుంచీ తను అందరికీ నచ్చే చదువుకొని, చక్కని భర్తను పెండ్లి చేసుకొని సుఖపడదామని ఎన్నో ఆశలు కల్పించుకున్నది. ఏని చేస్తోందేకాని రాజీ మనస్సు మనస్సులో లేదు. ఆ సాయంకాలమే "ఈవాళ సినిమాకి వెడదాము పెందలాడే వంటచెయ్యి" అంటూ సావిత్రమ్మ పిల్లలను ముస్తాబు చెయ్యటానికి వంటఇంట్లోకి వచ్చింది. అప్పుడే రాజీ పుస్తకాలు పోపు పెట్టెమీద పెట్టి బియ్యం కొలుస్తోంది. "అయితే రాజీ! ఏ కెందుకే ఈ చదువూ? చదువు లేకుండా, మే మంతా బ్రతకటం లేదుటే?" అన్నది కొంచెం మందలింపుగా సావిత్రమ్మ. రాజీ ఆ మాటలు వినిపించుకోకుండానే బియ్యం కడిగి పొయ్యిమీద పడేసింది. "అయితే మీ శారదమ్మ పెండ్లిటగా" అంది సావిత్రమ్మ పొరుపుగా, ఏదోవిధంగా మాట్లాడించాలనే కోరికతో. "ఈ ఏటికి అప్పుకున్నారు. వచ్చే ఏడు చేసుకుంటారట" అంటూ రాజీ తన సంతోషాన్ని వ్యక్త పరచింది. "ఏం ఇంకా వయస్సు చాలదనా, లేక తల పూర్తిగా నెరవలేదనా, నాకంటే ఎంతో పెద్దది. పెండ్లి చెయ్యలేదుగాని ఈ పాటికి...." అంటూ సావిత్రమ్మ వరసగా తన సంతానాన్ని ముస్తాబు చేసింది సినిమాకు. పిల్లలు తను భోజనం చేసి, పీట గుమ్మం కాచుకుని కూర్చున్నారు భర్త రాకకోసం. రాజీ మొండిగోడ దగ్గర నుంచుని ప్రక్కవున్న వాళ్ళతో, కబుర్లు చెప్తోంది. ఇంతలో ఆఫీసు బంట్రోతు "అయ్యగారు రేపు వెడతామన్నారు" అంటూ కబురు చెప్పి వెళ్ళిపోయాడు. సావిత్రమ్మ కెంతో అభిమానమనిపించింది. "మొగుడు కొట్టినందుకు కాదు, తోటి కోడలు దెప్పినందుకు" అన్న సామెతగా అనిపించాయి రాజీ, శారదల నవ్వులు. చివర కెల్లాగో ప్రక్కింటివాళ్ళ దగ్గర అప్పుతీసుకుని సినిమాకువెళ్ళారు సావిత్రమ్మ, పిల్లలు.

రాత్రి 8 గం॥ రాఘవరావుగారు ఆఫీసు నుంచి ఇంటి కొచ్చేసరికి రాజీ లెక్కలు చేసుకుంటోంది. "ఏం! రాజీ! చదువు కుంటున్నావా?" అంటూ ఆశ్చర్యంగా నిలబడి అడిగారు రాఘవరావుగారు. రాజీ లేచి పుస్తకాలు సర్ది, తలుపు చాటున, మౌనంగా నిల్చింది. "ఎవరికి చేత చెప్పించుకుంటున్నావే" అంటూ కుర్చీలో విశ్రాంతిగా కూర్చుంటూ. "మన ప్రక్కింటి శారదమ్మ రోజూ పరీక్షకెప్పుడు చెప్పుతున్నదండీ" అని మెల్లగా సమాధానం చెప్పింది రాజీ. "చాలా బాగ